ప్రజాశక్తి

సోమవారం 7, నవంబర్ 2022 5

శ్రీ సత్యసాయి



పాదయాత్రలో పాల్గొన్న నాయకుడికి సన్మానం

అమరాపురం : ఎన్నికల ముందు జగన్మోహన్‌రెడ్డి చేపట్టిన పాదయాత్రలో పాల్గొన్న వైసిపి నాయకులను ఆదివారం విజయవాడలో సన్మానించారు. శెట్టూరు ఎంపిపి సోమనాథరెడ్డిని ఈసందర్భంగా రాష్ట్ర మంత్రులు సన్మానించారు. వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేసిన పాదయాత్రలో సోమనాథ్‌రెడ్డి పాల్గొన్నారు. వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేసిన పాదయాత్రలో సోమనాథ్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సోమనాథ్ రెడ్డి ప్రజాశక్తితో మాట్లాడుతూ పాదయాత్రలో పాల్గొన్న తనను గుర్తించి సన్మానించడం ఆనందంగా ఉందన్నారు. మడకశిర నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తున్నానని చెప్పారు. మడకశిర నియోజకవర్గంలో వైసిపి తరపున ఎమ్మెల్యే టికెట్‌ను తన భార్య వన్నూరక్కకు కేటాయిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని చెప్పారు.



సోమనాథరెడ్డికి జ్ఞాపిక అందజేస్తున్న మంత్రులు



మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర నాయకులు ఓబులు

మైనార్టీల హక్కులను సాధించుకుందాం

ఆవాజ్ నగర మహాసభల్లో వక్తలు

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

ముస్లిం మైనార్టీల పట్ల బిజెపి అనుసరిస్తున్న విధానాలు ప్రమాదకరంగా ఉన్నాయని, మైనార్టీల హక్కులు సాధించుకోవడానికి ఐక్యంగా ఉద్యమిద్దామని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. ఆవాజ్ నగర 2వ మహాసభలు ఆదివారం జిల్లా పరిషత్ డిపిఒ కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించారు. ఆవాజ్ నగర అధ్యక్షుడు మసూద్ అధ్యక్షతన నిర్వహించిన మహాసభలకు సిఐటియు రాష్ట్ర నాయకులు జి.ఓబులు, యుటిఎఫ్ నాయకులు మహమ్మద్ జిలాన్, ముతవల్లి మహమ్మద్ జాఫర్, ఆవాజ్ జిల్లా కార్యదర్శి ముస్కిన్ తదితరులు హాజరయ్యారు. సిఐటియు రాష్ట్ర నాయకులు ఓబులు ముఖ్య అతిథిగా హాజరై ఆర్ఎస్ఎస్ లోతుపాతులు పుస్తకాన్ని ఆవిష్కరించారు. అంతకు మునుపు ఆవాజ్ నాయకులు సికిందర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సిఐటియు రాష్ట్ర నాయకులు ఓబులు మాట్లాడుతూ ముస్లిం మైనార్టీల సమస్యల పరిష్కారానికి ఐక్యంగా పోరాడుదామన్నారు. ముతవల్లి మహ్మద్ జాఫర్ మాట్లాడుతూ ముస్లిం మైనార్టీల కోసం ఆవాజ్ చేస్తున్న పోరాటాలు అభినందనీయం అన్నారు. ఆవాజ్ జిల్లా కార్యదర్శి ముస్కిన్ మాట్లాడుతూ మైనార్టీల హక్కుల కోసం ఐక్యంగా ఉద్యమిద్ధామన్నారు. ఆవాజ్ నగర అధ్యక్ష, కార్యదర్శులు మసూద్, వలి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం మైనార్టీల సంక్షేమ పథకాల్లో కోతలు విధించడం సరికాదన్నారు. దుల్హన్ పథకం, విద్యా, ఉపాధి పథకాలు అమలు చేయాలన్నారు. మైనార్టీ కార్పొరేషన్‌కు నిధులు మంజూరు చేయాలన్నారు. ఖాళీగా ఉన్న ఉర్దూ టీచర్ పోస్టులను భర్తీ చేయాలని, మైనార్టీలకు సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రాబోవు రోజుల్లో ఐక్యంగా పోరాటాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ నాయకులు బాబు, టోపీ హజరత్ గౌస్, శర్మాస్, షానూర్, ముర్తుజ, చాందు, ఫక్రు, ఎంపిటిసి రమీజాబీ, ఫాతిమా, వహీదా, రసూల్ బి, ఇస్మాయిల్, రహంతుల్లా, బాషా, అమీర్, ఇర్ఫాన్, బాబ్జాన్, దాదు, జాకీర్‌హుస్సేన్, మహబూబ్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

ఆవాజ్ నగర కమిటీ ఎన్నిక

ఆవాజ్ నగర 1వ కమిటీ అధ్యక్షులుగా మసూద్, కార్యదర్శిగా వలి, కోశాధికారిగా రహంతుల్లా, ఉపాధ్యక్షులుగా ఎఎం.బాషా, అమీర్, సహాయ కార్యదర్శిగా ఇస్మాయిల్, దాదుతో పాటు 20 మందితో కమిటీని ఎన్నుకున్నారు.

ఆవాజ్ నగర 2వ కమిటీ అధ్యక్షులుగా నిజాం, కార్యదర్శిగా ఇర్ఫాన్, కోశాధికారిగా మహబూబ్‌బాషా, ఉపాధ్యక్షులుగా ముర్తుజా, దాదు, జాకీర్ హుస్సేన్, సహాయ కార్యదర్శులుగా మదార్‌వలి, హుసేన్, ఖలీల్, బాబ్జాన్‌తో పాటు 20 మందితో కమిటీని ఎన్నుకున్నారు.

పొలిటికల్ ఫీవర్..

ప్రజలకు చేరువయ్యేందుకు నేతల యత్నాలు

మొదలైన పాదయాత్రలు

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

జిల్లాలో పొలిటికల్ ఫీవర్ మొదలైంది. ఎన్నికల సమయం ఇంకా చాలా ఉన్నప్పటికీ ఇప్పటి నుంచి ప్రజలకు చేరవయ్యేందుకు నేతలు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. ఏదోఒక పేరుతో ప్రజల దగ్గరకెళ్లేందుకు కార్యక్రమాలను రూపొందిస్తున్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పేరుతో అధికార వైసిపి ప్రయత్నాలు ముమ్మరం చేస్తోంది. దీనికి దీటుగా ప్రజా సమస్యలపై ప్రతిపక్ష టిడిపి ప్రజల్లోకి వెళ్లేందుకు కార్యక్రమాలు రూపొందిస్తున్నారు. పాదయాత్ర పేరుతో టిడిపి నేతలు జనంలోకి వెళ్తుతున్నారు. రాప్తాడు, పుట్టపర్తి నియోజకవర్గాల్లో పాదయాత్రల పేరుతో జనంలోకి వెళుతున్నారు. ఉరవకొండలో బాదుడే బాదుడు పేరుతో టిడిపి కార్యక్రమాలు చేపడుతోంది. రాప్తాడు నియోజకవర్గ ఇన్‌ఛార్జి మాజీ మంత్రి పరిటాల సునీత రైతు సమస్యల పేరుతో పాదయాత్రను ప్రారంభించారు. కనగానపల్లి నుంచి ప్రారంభమైన యాత్ర కొనసాగుతోంది. రైతాంగ సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం చెందిందంటూ ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారు. దీనికి ధీటుగా అధికార వైసిపి అభివృద్ధి, సంక్షేమం పేరుతో కార్యక్రమాలు చేపడుతోంది. ఉద్యోగ మేళా అని, పరిశ్రమలు ఈ ప్రాంతానికి వస్తున్నాయంటూ హడావుడిని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశ్‌రెడ్డి చేపడుతున్నారు. అయితే ఇవి ఇంకా కార్యరూపం దాల్చాల్సి ఉంది. ఇక పుట్టపర్తిలో మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి కూడా పాదయాత్ర చేపడుతున్నారు. రైతాంగ సమస్యలపైనే ఈయన యాత్ర చేపడుతున్నారు. జిల్లా కేంద్రం ఇక్కడ ఏర్పాటు చేయడంతోపాటు పరిశ్రమలు ఈ ప్రాంతానికి తీసుకొస్తున్నట్టు అధికార వైసిపి కార్యక్రమాలను చేపడుతోంది. ఉరవకొండ నియోజకవర్గంలో అక్కడి ఎమ్మెల్యే పిఎసి ఛైర్మన్ అయిన పయ్యావుల కేశవ్ రైతాంగ సమస్యలపై ఎప్పటికప్పుడు ఆందోళనలు రూపొందించే కార్యక్రమాలు చేపడుతున్నారు. దీనికి ప్రభుత్వ వైఫల్యాలే కారణమని ప్రజల్లోకి తీసుకెళు న్నారు. హంద్రీనీవా నీళ్ల ఆపేసి రైతులకు నష్టం చేస్తున్నారని ఆందోళనలను టిడిపి చేత చేయించారు. దీనికి ధీటుగా అక్కడి ఇన్‌ఛార్జి అయిన విశ్వేశ్వరరెడ్డి స్పందిస్తున్నారు. సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి హంద్రీనీవాకు నీరు విడుదల చేయించామని చెబుతున్నారు. తాడిపత్రిలో వైసిపి, టిడిపి మధ్య ముందు నుంచి పచ్చిగడ్డి వేస్తే భగ్గుమనే విధంగా ఉంటోంది. ఇద్దరూ పోటాపోటీగా ప్రచార కార్యక్రమాలతోపాటు, ఆందోళనలు సైతం చేపడుతున్నారు. ప్రభుత్వ వైఫల్యాలతోపాటు, స్థానిక ఎమ్మెల్యే వైఫల్యాలను ఎత్తి చూపేందుకు అక్కడి తాడిపత్రి మన్సిపల్ ఛైర్మన్ అయిన జెసి.ప్రభాకర్‌రెడ్డి ప్రయత్నిస్తున్నారు. ఆయన వల్లనే సమస్య అని ఎమ్మెల్యే పెద్దారెడ్డి ఎత్తిచూపే ప్రయత్నాలు చేస్తున్నారు. దీంతో నిత్యం ఈ నియోజకవర్గంలో ఉద్రిక్తత పరిస్థితులే కొనసాగుతూ ఉంటున్నాయి. అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి గడప గడపకూ కార్యక్రమాన్ని రెగ్యులర్‌గా చేపడుతున్నారు. ప్రజలకు ప్రభుత్వ కార్యక్రమాలు వివరించడంతోపాటు నగరాభివృద్ధి చేస్తున్నామని చెబుతున్నారు. ఇక్కడ మాత్రం టిడిపి అంత చురుగ్గా లేదనే చెప్పాలి. శింగనమలలోనూ వైసిపి గడప గడపకూ కార్యక్రమాలు చేపడుతుంటే టిడిపి అంతర్గతపోరుతో ముందుకెళ్లలేని పరిస్థితులు నెలకొన్నాయి. ధర్మవరంలో స్థానిక ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ప్రారంభం నుంచి గుడ్ మార్నింగ్ ధర్మవరం పేరుతో ప్రజల వద్దకు వెళ్తున్నారు. టిడిపి ఇన్‌ఛార్జిగా ఉన్న పరిటాల శ్రీరామ్ అప్పుడప్పుడు సమస్యలపై కొన్ని కార్యక్రమాలు చేపడుతున్నారు. తక్కిన నియోజకవర్గాల్లోనూ ప్రజలకు చేరవయ్యేందుకు నేతలు ప్రయత్నాలు సాగిస్తున్నారు. ప్రజల్లో ఎవరికి ఎంత బలముందని రాజకీయ పార్టీలు కూడా సర్వేలు నిర్వహిస్తున్నాయి. ఈ సర్వేల్లో తమ పేర్లు వచ్చే విధంగా చూసుకునేందుకు నేతలూ ప్రయత్నాలు చేస్తున్నారు.



పాదయాత్ర నిర్వహిస్తు్న పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ (ఫైల్ ఫొటో)

చదువుతో పాటు లలితకళల్లోనూ రాణించాలి

ప్రజాశక్తి-హిందూపురం

చదువుతో పాటు విద్యార్థులు లలిత కళలల్లోనూ రాణించాలని జిల్లా కలెక్టర్ బసంత్ కుమార్ పేర్కొన్నారు. పట్టణములోని రాజధాని పంక్షన్ హాల్‌లో అభిజ్ఞాన నృత్యాలయం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండు రోజులు వర్క్ షాప్‌లో ఆదివారంతో ముగిసింది. ముగింపు కార్యక్రమానికి కలెక్టర్ బసంత్‌కుమార్, మండల విద్యాశాఖ అధికారి గంగప్ప, బిజెపి నాయకులు రమేష్ రెడ్డి, లక్ష్మి విలాస్ నిర్వాహకులు పాండురంగరావు, భాస్కర్‌రెడ్డి, శ్రీధర్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేవలం చదువులకే పరిమితం కాకుండా విద్యార్థులు కళలపై ఆసక్తి చూపాలన్నారు. నృత్యంలో ప్రతిభ ను కనపరిచిన విద్యార్థులకు జ్ఞాపికతో పాటు ప్రశంసాపత్రాలను అందజేశారు. కలెక్టర్ దంపతులు చెట్లు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు.



జ్ఞాపిక అందజేస్తున్న కలెక్టర్

అంగన్‌వాడీల సమస్యలపై ఐక్యంగా ఉద్యమిద్దాం



మాట్లాడుతున్న అంగన్‌వాడీ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి సుబ్బరావమ్మ

యూనియన్ రాష్ట్ర కార్యదర్శి సుబ్బరావమ్మ

విజయవంతంగా ముగిసిన అంగన్‌వాడీల జిల్లా మహాసభలు

రెండు జిల్లాల నూతన కమిటీల ఎన్నిక

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

అంగన్‌వాడీ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఐక్యంగా పోరాడుదామని ఆంధ్రప్రదేశ్ అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుబ్బరావమ్మ పిలుపునిచ్చారు. అనంతపురం నగరంలో రెండు రోజుల పాటు శ్రీ అనంత షిరిడీ సాయినాథ్ కల్యాణమండపంలో నిర్వహించిన అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ ఉమ్మడి అనంతపురం జిల్లా 7వ మహాసభలు ఆదివారం విజయవంతంగా ముగిశాయి. అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు శకుంతల అధ్యక్షతన నిర్వహించిన మహాసభలకు ముఖ్య అతిథిగా హాజరైన అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుబ్బరావమ్మ మాట్లాడుతూ అంగన్‌వాడీల వ్యవస్థను పటిష్టం చేయాల్సిన కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేసే రీతిలో వ్యవహరించడం దుర్మార్గం అన్నారు. బడ్జెట్‌లో నిధుల కేటాయింపులో కోతలు విధిస్తూ, మరోపక్క ఎన్ఇపి అంటూ అంగన్‌వాడీ కేంద్రాలకు మంగళం పాడేందుకు కుట్ర చేస్తున్నట్లు ఉందన్నారు. నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అతి వేగంగా సంస్కరణలు అమలుచేయడం విడ్డూరంగా ఉందన్నారు. అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించడంలో అదే వేగం ఎందుకు చూపించడం లేదని ప్రశ్నించారు. తెలంగాణాలో వేతనాలు పెంచి పిఆర్‌సి కూడా అమలు చేశారని, ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందాన ఉందని విమర్శించారు. పైగా ప్రభుత్వమే సమస్యలు సృష్టించడం ఆందోళన కలిగిస్తోందన్నారు. శాశ్వత ప్రాతిపదికన సూపర్‌వైజర్ పోస్టులు భర్తీ చేయకుండా ఇన్‌ఛార్జీల పేరుతో భర్తీ చేస్తుండటం అంగన్‌వాడీ మధ్య చీలిక తేవడమే అవుతుందన్నారు. ఈ విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. అంగన్‌వాడీల సమస్యలపై మహాసభ తీర్మానాలు చేసిందన్నారు. అంగన్‌వాడీలకు కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటీ ఇవ్వాలని, పెన్షన్‌తో కూడిన రైటర్డ్‌మెంట్ బెనిఫిట్స్ అమలు చేయాలని, బకాయి మెను ఛార్జీలు, టిఎ, గ్యాస్ బిల్లులు, సిబి ఈవెంట్ బిల్లులు చెల్లించాలని, అర్హులకు ఉద్యోగోన్నతి కల్పించాలని, మినీ సెంటర్లను జనాభాకు అనుగుణంగా మెయిన్ సెంటర్లుగా మార్పు చేయాలని, వేధింపులు, తొలగింపులు ఆపాలని, రిజర్వేషన్లు అమలుచేసి శాశ్వత ప్రాతిపదికన సూపర్‌వైజర్లను నియమించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యల పరిష్కారానికి ఐక్యంగా పోరాటాలు చేస్తామని చెప్పారు. ఈ నెల 25, 26 తేదీల్లో గుంటూరులోని వెంకటేశ్వర కల్యాణమండపంలో అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆల్ ఇండియా యూనియన్ నేతలు హాజరవుతున్నట్లు తెలిపారు. జిల్లా నుంచి అంగన్‌వాడీలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

సిఐటియు రాష్ట్ర నాయకులు జి.ఓబులు మాట్లాడుతూ అంగన్‌వాడీల సమస్యల పరిష్కారానికి నిర్వహంచే న్యాయమైన పోరాటాలకు సిఐటియు సంపూర్ణ మద్దతు ఇస్తూ ప్రత్యక్షంగా ఉద్యమిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు అనంతపురం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.నాగమణి, ఎస్.నాగేంద్రకుమార్, శ్రీసత్యసాయి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీనివాసులు, ఇఎస్.వెంకటేష్, శ్రామిక మహిళా కన్వీనర్ దిల్షాద్, అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శంకుతల, శ్రీదేవి, సిఐటియు జిల్లా కోశాధికారి గోపాల్, వినోద్, సాంబశివ తదితరులు పాల్గొన్నారు.

అనంతపురం జిల్లా కమిటీ ఎన్నిక

అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ అనంతపురం జిల్లా కమిటీ అధ్యక్షులుగా కె.శకుంతల, జిల్లా ప్రధాన కార్యదర్శిగా జె.రమాదేవి, జిల్లా కోశాధికారిగా వి.జమున, జిల్లా ఉపాధ్యక్షులుగా జ్యోతిలత, బేబి, పాతక్క, సహాయ కార్యదర్శులుగా కాత్యాయని, అశ్వర్థమ్మ, లావణ్య, రేష్మ, గౌరవాధ్యక్షులుగా ఎస్.నాగేంద్రకుమార్, మినీ వర్కర్స్ నుంచి లక్ష్మి, హెల్పర్స్ నుంచి రమాదేవిలను ఎన్నుకున్నారు.

శ్రీసత్యసాయి జిల్లా కమిటీ ఎన్నిక

అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ శ్రీసత్యసాయి జిల్లా నూతన కమిటిని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా పి.మాబున్నిషా, జిల్లా ప్రధాన కార్యదర్శిగా వి.శ్రీదేవి, జిల్లా కోశాధికారిగా సిఎస్.శ్రీదేవి, ఉపాధ్యక్షులుగా చంద్రకళ, దిల్షాద్, పార్వతమ్మ, లక్ష్మిదేవి, సహాయ కార్యదర్శులుగా లావణ్య, పద్మావతి, సుశీల పాటు 25 మందితో కమిటీ ఎన్నుకున్నారు.

వ్యవసాయరంగాన్ని కాపాడుకుందాం

'మనభూమి మన భవిష్యత్తు' పుస్తకావిష్కరణలో వక్తలు

ప్రజాశక్తి-సోమందేపల్లి

వ్యవసాయ రంగాన్ని కాపాడుకుందామని వక్తలు పిలుపునిచ్చారు. మండల పరిధిలోని మాగే చెరువు గ్రామ సచివాలయం వద్ద సాహితీ స్రవంతి ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 'మనభూమి మన భవిష్యత్తు' పుస్తకావిష్కరణ చేశారు. ఈకార్యక్రమానికి అధ్యక్షత వహించిన రైతు సంఘం మండల కార్యదర్శి భాస్కర్ మాట్లాడుతూ రైతాంగం అంతరించిపోతున్న ప్రస్తుత తరుణంలో సాహితీ స్రవంతి శ్రీ సత్యసాయి జిల్లా కన్వీనర్ హరి రైతాంగ ప్రస్తుత పరిస్థితుల అనుగుణంగా మనభూమి మన భవిష్యత్తు పుస్తకం రచించినందుకు ధన్యవాదాలు తెలిపారు, ఈ పుస్తక విశ్లేషణ నేటి రైతాంగ పరిస్థితులకు అద్దం పట్టిందన్నారు. యుటిఎఫ్ నాయకులు నారాయణస్వామి, తొంబై సంవత్సరాల వృద్ధ రైతు నరసయ్య తదితరులు మాట్లాడుతూ నేటి రైతాంగ జీవనస్థితిగతులు రైతుల దుర్భర పరిస్థితులు రైతుల పట్ల ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలను వివరించారు. పుస్తక రచయిత హరి మాట్లాడుతూ కార్పొరేట్ ప్రభుత్వాల కుతంత్రాలతో రైతుల పరిస్థితి దారుణంగా తయారైందన్నారు. 75 సంవత్సరాల స్వతంత్ర ఉత్సవాల సందర్భంగా ఆజాదిక అమృత్ మహోత్సవం జరుపుకుంటున్న కేంద్ర ప్రభుత్వానికి రైతుల కష్టాలు కనపడలేదని విమర్శించారు. నాలుగు సంవత్సరాలలో లక్షల మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నట్లు ప్రభుత్వ నివేదికలు చెబుతున్నాయన్నారు. వ్యవసాయ రంగంలో వచ్చిన మార్పుల వల్ల భూమి కాలుష్యమై ప్రజల ఆరోగ్యం జీవన విధానం తీవ్రంగా దెబ్బతినిందన్నారు. ఈ దారుణాలను ప్రతికటించకపోతే భవిష్యత్ తరాలకు ద్రోహం చేసిన వారమవుతామన్నారు. జవాబుదారీతనంగా వ్యవసాయ రంగాన్ని కాపాడుకుందాం దేశాన్ని రక్షించుకుందాం అని చెప్పే చిన్న ప్రయత్నమే ఈ పుస్తకమని చెప్పారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘ సహాయ కార్యదర్శులు పి సత్యనారాయణ, నందగోపాల్ రెడ్డి, చేనేత సంఘ నాయకులు రాజగోపాల్, బాలస్వామి, రైతులు నారాయణప్ప, నరసయ్య, రిటైర్డ్ విఆర్ఓ అంజనప్ప, తిమ్మయ్య, కొల్లప్ప, శివప్ప, బీరప్ప, తిమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



పుస్తకావిష్కరణ చేస్తున్న నాయకులు

శాంతిభద్రతలకు విఘాతం కల్పిస్తే ఉపేక్షించం


శ్రీసత్యసాయి జిల్లా ఎఎస్‌పి రామకృష్ణప్రసాద్

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

శ్రీ సత్య సాయి జిల్లా ఏర్పడిన నాటినుండి శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు శ్రీ సత్య సాయి జిల్లా అదనపు ఎస్పీ రామకృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. జిల్లాలోని 32 మండలాల్లోని పోలీస్ స్టేషన్లలో నేరాల రేటు పెరగకుండా ఎప్పటికప్పుడు కేసులను పరిశీలిస్తూ నిందితులకు శిక్ష పడేవిధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. సమస్యాత్మక గ్రామాల్లో పోలీసులు పల్లెనిద్ర కార్యక్రమం ద్వారా సమస్యలను గుర్తిస్తున్నామని చెప్పారు. వాటి పరిష్కారం కోసం అవగాహన కల్పించి శాంతి భద్రతలను కాపాడుతున్నామని తెలియజేశారు. ఆదివారం ఆయన ప్రజాశక్తితో మాట్లాడుతూ పలు ఆసక్తికర విషయాలను వెలిబుచ్చారు.

ప్రశ్న : శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ కార్యాలయంలో స్పందన ఫిర్యాదుల పరిష్కార మార్గాలేవి?

జవాబు : శ్రీ సత్యసాయి జిల్లా ఏర్పడిన నాటి నుండి ప్రతి సోమవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో స్పందన కార్యక్రమం నిర్వహిస్తున్నాం. ఈ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ రాహుల్ దేవ్ సింగ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నాం. జిల్లా నలుమూలల నుండి ఎంతోమంది ఫిర్యాదుదారులు సమస్యలను నేరుగా వచ్చి ఎస్పీ దృష్టికి తీసుకు వస్తున్నారు. వాటిలో కొన్నింటిని ఇక్కడే పరిష్కరిస్తున్నాం. మరికొన్నింటిని ఆయా పోలీసు స్టేషన్ల పరిధిలో పరిష్కారం చూపుతున్నాం. ప్రతివారం వందలోపు ఫిర్యాదుదారులు వస్తున్నారు. వారి సమస్యలను క్షుణ్ణంగా విని పరిష్కరిస్తున్నాం. కోర్టు పరిధిలో ఉన్న వాటికి పరిష్కారం సంబంధిత అధికారులకు సూచిస్తున్నాం. స్పందనకు వచ్చే ప్రతి ఫిర్యాదు దారుని సమస్యలను విని పరిష్కారం చూపుతున్నాం.



ప్రశ్న : జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలపై మీ చర్యలేమి ?

జవాబు : జిల్లాలో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరక్కుండా పోలీసుల నిఘా పెంచాం. అక్రమ మద్యం, గుట్కా, రవాణాకు అడ్డుకట్ట వేశాం. కర్ణాటక సరిహద్దుల నుండి రాష్ట్రంలోకి ఎలాంటి అక్రమ రవాణా జరక్కుండా గట్టి చర్యలు చేపడుతున్నాం. పేకాట మట్కా, క్రికెట్ బెట్టింగులు రాయుళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టి వారిపై దాడులు నిర్వహించి కేసులు నమోదు చేసి శిక్షలు పడే విధంగా చర్యలు తీసుకుంటున్నాం. మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నాం. భూ దందాలు, గ్రూపులు, దొంగతనాలు, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటూ వారిపై కేసులు బనాయించి శిక్షలు విధిస్తున్నాం.

ప్రశ్న : జిల్లాలో కేసుల పరిష్కారానికి చర్యలేవి ?

జవాబు : జిల్లాలో వ్యాప్తంగా ఉన్న పోలీస్ స్టేషన్ల పరిధిలో కేసుల పరిష్కారం కోసం ప్రత్యేకంగా లోక్‌అదాలత్ ద్వారా పరిష్కారానికి అన్ని చర్యలూ తీసుకుంటున్నాం నవంబర్ 11, 12 తేదీల్లో జిల్లాలో లోక్‌అదాలత్ ద్వారా పెద్ద మొత్తంలో కేసులు పరిష్కారం చేయనున్నాం. పెండింగ్‌లో ఉన్న కేసుల విచారణ పూర్తిచేసి, కోర్టులో త్వరగా నెంబర్ వచ్చేలా చర్యలు తీసుకొనేవిధంగా అధికారులకు సూచించాం. పెండింగ్‌లో ఉన్న కేసుల పరిష్కారం కోసం ప్రజలకు అవగాహన కల్పించి వాటి పరిష్కారం కోసం చర్యలు చేపట్టనున్నాం. దీని ద్వారా సదరు పోలీస్‌స్టేషన్లలో కేసులు పరిష్కారం కానున్నాయి.



ప్రశ్న : జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలు ఏమి?

జవాబు : శ్రీ సత్యసాయి జిల్లాలో శాంతి భద్రతకు ఎలాంటి విఘాతం కలగకుండా గట్టి చర్యలు చేపడుతున్నాం. మహిళలపై జరిగే నేరాలను కట్టడిచేయడంతో పాటు నేరాల విచారణ వేగవంతం చేస్తున్నాం. పోక్సో తదితర కేసుల్లో అలసత్వం వహించకుండా శాంతిభద్రతల పరిరక్షణ విషయంలో రాజీ పడకుండా గట్టి చర్యలు తీసుకుంటున్నాం. నేరం చేసిన వారు ఎలాంటి వారైనా ఉపేక్షించే ప్రసక్తి లేదు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించేవారు, గుప్తనిధుల వేటగాళ్లు, భూ కబ్జాదారులు, ల్యాండ్ సెంటిమెంట్లు, అక్రమ రవాణా చేస్తున్న వ్యక్తులపై తగిన చర్యలు తీసుకుంటాం.



సమావేశంలో మాట్లాడుతున్న బత్తల హరిప్రసాద్

ఓటరుగా పేరు నమోదు చేసుకోండి

కదిరి టౌన్ : అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడు ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓటరుగా పేరు నమోదు చేసుకోవాలని డాక్టర్ బత్తల హరిప్రసాద్ పిలుపునిచ్చారు. కదిరి రూరల్ కుమ్మరవాండ్ల పల్లి లోని తన నివాసంలో డాక్టర్ హరిప్రసాద్ మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటర్ నమోదు కొరకు తన ఆధ్వర్యంలో పట్టణంలోని వలి సాబ్ రోడ్ రాయచూర్ రోడ్ లోని వింటూ మెడికల్ స్టోర్, మున్సిపల్ ఆఫీస్ వద్ద బిస్మిల్లా కంప్యూటర్ సెంటర్, కుమ్మరవాండ్లపల్లి లోని తన నివాసం వద్ద ఓటరు నమోదు కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. 2019 అక్టోబర్ 31 లోపు డిగ్రీపూర్తి చేసుకొన్న ప్రతి ఒక్కరు తమ ఓటరుగా నమోదు చేయించుకోవాలని సూచించారు. అలాగే ఉపాధ్యాయులు కూడా ఓటరుగా తమ పేరు నమోదు చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కదిరి పట్టణ అధ్యక్షులు కెఎస్. బాహుద్దీన్, మాజీ సర్పంచి బత్తల వెంకట రమణ, కదిరి రూరల్ వైస్ ఎం పి పి బత్తల ఆదినారాయణ, వడ్డెర సంఘం జిల్లా కార్యదర్శి సంపంగి గోవర్ధన, మస్తాన్ ఖాన్, ఖిశాల్, జహిన్, శ్రావణ కుమార్, జయరామ్, అల్లుగుండు నారాయణ స్వామి, బలపాల చంద్ర, సోము, బాజిజాన్, ముబారక్, మెహబూబ్, కిరణ్, ఇమాముల్ల, జిలాన్ తదితరులు పాల్గొన్నారు.

బాధితుడికి ఆర్థికసాయం

రొద్దం : ప్రమాదంలో గాయపడి చికిత్స అనంతరం విశ్రాంతి తీసుకుంటున్న మండలంలోని బూచర్ల గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త నాగరాజుకు టిడిపి నాయకులు ఆర్థికసాయం చేశారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ, సీనియర్ నాయకులు మాధవ నాయుడు, తెలుగుదేశం పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు సుబ్బరత్నమ్మ, పెనుకొండ నియోజకవర్గం కమిటీ అధ్యక్షులు చిన్నప్పయ్య, జిల్లా అధికార ప్రతినిధి, నరసింహులు ఎం కొత్తపల్లి సర్పంచ్ నాగరాజు తదితరులు బాధితునికి ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అంజనేయులు, రెడ్డి వారి మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

అండర్ 18 క్రికెట్ పోటీల్లో కదిరి జట్టు విజయం

కదిరి టౌన్ : ఆర్డీటీ, జిల్లా క్రికెట్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఏపిఎల్ (అనంత ప్రీమియర్ లీగ్) మహిళల క్రికెట్ పోటీలలో హిందూపురం జట్టుపై కదిరి జట్టు విజయం సాధించినట్లు కోచ్ నజీర్ తెలిపారు. ఈ మ్యాచ్‌ను సాధన స్కూల్ హెడ్ మాస్టర్ సాదిక్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మనోహర్, విజయ్, నరసింహమూర్తి, సుధాకర్, క్రికెట్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ఉచిత మెగా వైద్యశిబిరం

ధర్మవరం టౌన్ : పేద ప్రజలకు సేవ చేయడంలోనే సంతృప్తి ఉందని యువర్స్ ఫౌండేషన్ కార్యదర్శి సుంకు సుకుమార్, కోశాధికారి రాధాకృష్ణ, క్లాంపు ఛైర్మన్ కోటేశ్వరరావు, షీలా నాగేంద్ర, చాంద్‌బాషా, రంగనాథ్ పేర్కొన్నారు. బెంగళూరు కావేరి ఆసుపత్రి, యువర్స్ ఫౌండేషన్ సంయుక్తంగా పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కావేరి ఆసుపత్రి పీఆర్ఓ మునీంద్ర, యువర్స్ ఫౌండేషన్ ప్రతినిధులు డాక్టర్ సుబ్బారావు, రమేష్‌బాబు, పోలా ప్రభాకర్, జయరాం తదితరులు పాల్గొన్నారు.



వైద్యశిబిరంలో డాక్టర్లు, నిర్వాహకులు

మడకశిర : ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఆదివారం ఏర్పాటు చేశారు. మడకశిర నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న విశ్రాంత ఉద్యోగులకు, ఆర్టీసీ సిబ్బందికి, సామాన్య ప్రజలకు ఈ సందర్భంగా కంటి పరీక్షలు నిర్వహించారు. ఆపరేషన్ అవసరమైన వారిని హిందూపురం సాయిచైతన్యాసుపత్రికి రెఫర్ చేశారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ తో పాటు యూనియన్ నాయకులు రవిశేఖర్ రెడ్డి, రఫీక్, రంగనాథ్, నరసింహులు, సిద్ధగంగప్ప హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మట్టి తరలింపును అడ్డుకున్న రైతులు

గోరంట్ల : మండలంలోని పాలసముద్రం పంచాయతీ సామలపల్లి సమీపాన ఉన్న వెంకటప్ప కుంట కబ్జా చేయడానికి ట్రాక్టర్లతో మట్టిని తరలిస్తున్నారని రైతులు ఆందోళనకు దిగారు. మట్టిని తరలించుకుంటూ చెరువు కింద సాగు చేసుకుంటున్న రైతులు ఆదివారం అడ్డుకున్నారు. చెరువు కబ్జాను కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతూ చెరువు దగ్గర సామలపల్లి రైతులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ వెంకటప్ప కుంట సర్వేనెంబర్ 153/3 లో 10 ఎకరాలు ఉందన్నారు. కొంతమంది స్వార్థపరులు ఈ చెరువును కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. చెరువులోకి నీళ్లు రాకుండా కాలువలను పూడ్చివేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు స్పందించి చెరువు కబ్జా కాకుండా చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు రాము, శంకర, రామాంజనేయులు, అశ్వర్థప్ప, రామచంద్ర నాయక్ తదితరులు పాల్గొన్నారు

పలువురు జనసేన పార్టీలో చేరిక

ధర్మవరం టౌన్ : పట్టణంలోని కేతిరెడ్డికాలనీకి చెందిన 10 కుటుంబాలకు చెందిన వారు జనసేన పార్టీతీర్థం పుచ్చుకున్నారు. కేతిరెడ్డికాలనీకి చెందిన సంజీవ్, బుల్లుకొండ సురేష్, జోలా మూర్తి, గాజులసుబ్రమణ్యం తదితరులకు జనసేన పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి పార్టీ కండువాలు వేసి జనసేనలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా చిలకం మాట్లాడుతూ పార్టీ ని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో మత్స్యకార వికాస విభాగం రాష్ట్ర ప్రధానకార్యదర్శి బెస్త శ్రీనివాసులు, నాయకులు ముక్కర కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్ట ఉత్సవాల కరపత్రాలు ఆవిష్కరణ

ధర్మవరం టౌన్ : పట్టణంలోని శ్రీ భద్రావతి భావనారుషీంద్రుల దేవాలయంలో నూతన విగ్రహ ప్రతిష్ఠ ఉత్సవానికి సంబంధించిన కరపత్రాలను శ్రీ పద్మశాలీయ బహుత్తమ సంఘం నాయకులు ఆదివారం ఆవిష్కరించారు. సంఘం అధ్యక్షుడు జక్కా చిన్న శింగయ్య, ఉపాధ్యక్షుడు జింకా రామాంజనేయులు, ప్రధాన కార్యదర్శి జింకా చిన్నప్ప తదితరులు స్థానిక మార్కెట్ వీధిలోని పద్మశాలీయ కళ్యాణ మండపంలో ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 30వతేది నుంచి డిసెంబర్ 4వ తేది వరకు విగ్రహ ప్రతిష్ఠ ఉత్సవాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి బొడగల శంకర్, కోశాధికారి పొరాళ్ల పుల్లయ్య, గౌరవ అధ్యక్షులు కుంటుమల్ల నారాయణ, ఆర్గనైజర్ లక్ష్మీకాంతం, నాగమల్లి వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

విద్యుత్ వైరు మీదపడి వ్యక్తి మృతి



విద్యుత్‌తీగ తెగిపడిన ప్రాంతం (ఇన్‌సెట్‌లో మృతుడు)

ప్రజాశక్తి - నంబులపూలకుంట

విద్యుత్ తీగ మీద పడి వ్యక్తి మృతిచెందిన సంఘటన ఆదివారం నంబులపూలకుంటలో చోటు చేసుకుంది. ఈఘటనకు సంబంధించి గ్రామస్తులు తెలిపిన వివరాలు... మండల కేంద్రంలోని బక్కిరెడ్డి బజార్‌కు చెందని రెడ్డప్ప రెడ్డి (51) తన పాడిఆవులను మేపడానికి కనుమూలకుంట వద్దకు ఆవులను తీసుకెళ్లారు. సాయంత్రం ఇంటికి వస్తున్న సమయంలో అతని మీద విద్యుత్ తీగ తెగిపడింది. దీంతో షాక్‌కు గురైన రెడ్డప్పరెడ్డి అక్కడికక్కడే మృతిచెందాడు. తన తండ్రి ఎంతసేపటికి ఇంటికి రాకపోవటంతో రెడ్డప్పరెడ్డి కుమారుడు తన తండ్రి సెల్‌కు ఫోన్ చేశారు. స్పందించకపోవడంతో వెతకడానికి వెళ్లాడు. కనుమూలకుంట వద్ద కరెంటుతీగ మీద పడి విద్యుత్‌షాక్‌తో మృతిచెందిన రెడ్డప్పరెడ్డి కన్పించాడు. విషయం తెలుసుకున్న ఎస్ఐ సద్గురుడు సంఘటనాస్థలాన్ని పరిశీలించారు.

విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం : విద్యుత్ సమస్యల పరిష్కారంలో విద్యుత్‌శాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు విమర్శిస్తున్నారు. కార్యాలయంలో కాలక్షేపం చేయడం తప్ప విద్యుత్ వైర్లు ఎక్కడ ప్రమాదంలో ఉన్నాయో గమనించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మూడు నెలల క్రితం మండల కేంద్రంలో కొత్త రోడ్డు వద్ద విద్యుత్ తీగ తెగి చిల్లర దుకాణం మీద పడటంతో దుకాణం పూర్తిగా కాలిపోయింది. అదే ప్రాంతంలో ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను తొలగించాలని పలుమార్లు కోరినా పట్టించుకోవటం లేదని విమర్శిస్తున్నారు.

క్రీడా దుస్తులు అందజేత

ప్రజాశక్తి రొద్దం

సాఫ్ట్ బాల్ క్రీడలలో రాణించి పాఠశాలకు రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు తీసుకురావాలని ఎస్ఐ నాగస్వామి సూచించారు. ఆదివారం స్థానిక కస్తూరిబా గురుకుల బాలికల పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సాఫ్ట్‌బాల్ క్రీడాకారులైన 36 మంది విద్యార్థులకు క్రీడాదుస్తులను దాతలు అందజేశారు. దాతలు వేణుగోపాల్, రవి శేఖర్ రెడ్డి, పోలీస్ పోతన్న కలసి విద్యార్థులకు క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఎస్ఓ నాగరత్నమ్మ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



క్రీడాదుస్తులతో విద్యార్థులు

మున్సిపల్ ఉద్యోగిపై దాడి అమానుషం

ధర్మవరం టౌన్ : ధర్మవరం మున్సిపల్ ఉద్యోగిపై కౌన్సిలర్ దాడి చేయడం అమానుషమని మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ విమర్శించారు. ఈసందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పట్టణంలో వైసీపీ నేతల ఆరాచకాలు రోజురోజుకూ పెట్రేగి పోతున్నాయన్నారు. విధినిర్వహణలో భాగంగా నోటీసులు ఇవ్వటానికి వెళ్లిన మున్సిపల్ ఉద్యోగిపై దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించి కౌన్సిలర్‌పై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

కౌన్సిలర్‌పై చర్యలకు డిమాండ్ : మున్సిపల్ ఉద్యోగి కృష్ణపై దాడి చేసి అసభ్యపదజాలంతో దూషణలు చేసిన కౌన్సిలర్ జేసీబీ రమణను తక్షణమే అరెస్టు చేయాలని టీడీపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు టీడీపీ నాయకులు పణికుమార్, పురుషోత్తంగాడ్, పరికేసుధాకర్. భీమనేని ప్రసాద్నాయుడు, కేశగాళ్ల శ్రీనివాసులు, చెలిమిశివరాం తదితరులు ఆదివారం రాత్రి మున్సిపల్ ఉద్యోగి కృష్ణ ఇంటికి వెళ్లి కృష్ణను పరామర్శించారు. అనంతరం టూటౌన్ పోలీస్ స్టేషన్ కు వెళ్లి కౌన్సిలర్‌ను అరెస్టు చేయాలని వినతి పత్రం అందజేశారు.

సేవాస్ఫూర్తిని కొనసాగించాలి

ప్రజాశక్తి-హిందూపురం

వాసవి క్లబ్ ఆధ్వర్యంలో పెద్దలు చేసిన సేవలను స్ఫూర్తిగా తీసుకుని మెంబర్లు సేవా కార్యక్రమాలను మరింత మెరుగుగా చేయాలని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అంతర్జాతీయ మాజీ అధ్యక్షులు వేముల హజరథయ్యా గుప్తా పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని పరమేశ్వరి హాల్‌లో వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ జిల్లా సర్వ సభ్య సమావేశం జిల్లా గవర్నర్ కట్టా అమర్ అధ్యక్షతన జరిగింది. సమావేశ పర్యవేక్షకులుగా సంతోష్ చక్రవర్తి వ్యవహరించారు. ఎలక్షన్ కమిటీ చైర్మన్ సుంకు చంద్రశేఖర్, అంతర్జాతీయ సీనియర్ ఉపాధ్యక్షులు దాసా సందేష్, అంతర్జాతీయ సహాయ కార్యదర్శి బైసాని సేషపానిల ఆధ్వర్యంలో 2023వ సంవత్సరానికి గవర్నర్‌గా ఎంపికైన తల్లం సుధాకర్‌చే ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం వివిధ క్లబ్ వారు చేసిన సేవా కార్యక్రమాలపై చర్చించారు. ఈ సమావేశంలో సత్యసాయి, అనంతపురం, కడప, అన్నమయ్య జిల్లాల్లో వున్న 45 వాసవి క్లబ్‌ల నిర్వాహకులకు 2022 వ సంవత్సరంలో వారందరూ చేసిన సేవలకు జిల్లా గవర్నర్ కట్టా అమర్ కట్టా అమర్ అవార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో హిందూపురం క్లబ్ అధ్యక్షులు సూర్యనారాయణ, దాసా గంగాధర్, మాజీ అధ్యక్షులు రఘునందన్, హరి, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వేముల

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

రొద్దం : మండలంలోని పెద్ద గువ్వల పల్లికి చెందిన గొల్ల వెంకటేష్ (40) ఇటీవల మృతిచెందాడు. దీంతో మృతుని కుటుంబానికి యాదవ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఆర్థికసాయం అందజేశారు. అనంతపురం జిల్లా యాదవ యువజన సంఘం అధ్యక్షులు, బీసీ సంఘం అధ్యక్షులు జిట్టా రామ్మోహన్ యాదవ్, గడ్డం రాజగోపాల్ యాదవ్ సమక్షంలో మృతుని కుటుంబానికి 30 వేల రూపాయలను అందజేవారు. మృతుని కుమార్తె వైష్ణవి చదువుకోడానికి అన్ని విధాలుగా సహకారం అందజేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యాదవుల యువజన సంఘం జిల్లా నాయకులు శ్రీనాథ్ యాదవ్, మూలింటి మంజునాథ్ యాదవ్, కృష్ణ యాదవ్, మోహన్ యాదవ్, అశోక్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



బాధితులకు ఆర్థికసాయం అందజేస్తున్న నాయకులు

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ

ధర్మవరం టౌన్ : ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను బాధితులకు స్థానిక ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి అందజేశారు. తన నివాసంలో ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 13 మంది బాధితులకు రూ.9.30లక్షల విలువైన చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు.

రోడ్డు విస్తరణ పేరుతో ఇళ్లు కూల్చడం హేయం

ప్రజాశక్తి ధర్మవరం టౌన్

గుంటూరు జిల్లా ఇప్పటం గ్రామంలో రోడ్డు విస్తరణ పేరుతో ఇళు కూల్చేయడం హేయమైన చర్యని ఈ చర్యని తీవ్రంగా ఖండిస్తున్నామని జనసేన రాష్ట్ర ప్రధానకార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జనసేన పార్టీ అవిర్భావ సభకు స్థలం ఇచ్చినందుకు వైసీపీ కక్షసాధింపు చర్యలో భాగంగా ఇళ్లను కూల్చివేశారని ఆరోపించారు. సజ్జల రామకృష్ణారెడ్డి రాజ్యాంగేతర శక్తిగా ఎదుగుతూ, షాడో సిఎంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. జోగిరమేష్, కోడలినాని. అంబటి రాంబాబు నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని లేదంటే ప్రజలే తరిమికొడతారని హెచ్చరించారు.

నేడు 'స్పందన'

పుట్టపర్తి అర్బన్: కలెక్టరేట్ తో పాటు డివిజన్, మండలాల స్థాయిలో స్పందన కార్యక్రమం సోమవారం యథావిధిగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బసంత్ కుమార్ తెలిపారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. సోమవారం ఉదయం 9:30 గంటల నుంచి స్పందన అర్జీలు స్వీకరిస్తామన్నారు. అర్జీదారులు తమ సమస్యలు వివరించే అర్జీతోపాటు ఆధార్ కార్డు నకలు జతపరిచి ఫోన్ నెంబర్ వేయాలని సూచించారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు.

నేరాలు ఘోరాలు

మున్సిపల్ ఉద్యోగిపై వైసీపీ కౌన్సిలర్ దాడి

ధర్మవరం టౌన్ : ఇచ్చిన అనుమతుల కంటే ఎక్కువగా ఇంటి నిర్మాణం చేపట్టాడన్న కారణంతో ఇద్దరు వ్యక్తులకు నోటీసులు ఇవ్వటానికి వెళ్లిన మున్సిపల్ ఉద్యోగిపై 4వ వార్డు కౌన్సిలర్ దాడికి పాల్పడ్డాడు. అందుకు సంబందించిన వివరాలు... 4వ వార్డులో తిరుపాల్ శేషయ్య అనే వ్యక్తులు మున్సిపల్ అధికారులు ఇచ్చిన అప్రూవల్ కంటే ఎక్కువగా ఇంటి నిర్మాణం చేస్తున్నారు. ఈవిషయంపై మున్సిపల్ అధికారులు జారీ చేసిన నోటీసును ఇవ్వడానికి మున్సిపల్ ఉద్యోగి కృష్ణ ఆదివారం అక్కడికి వెళ్లాడు. అయితే ఆ ఇంటి యజమాని నోటీసు తీసుకోకుండా కౌన్సిలర్ జేసీబీ రమణకు ఫోన్ చేశాడు. దీంతో వెంటనే ఆ కౌన్సిలర్ మున్సిపల్ ఉద్యోగికి ఫోన్ చేసి 'రేయ్ అక్కడినుండి వెళ్లిపో.. లేదంటే దెబ్బలు తింటావ'ంటూ నానా దుర్భాషలాడారు. దీంతో ఆ ఉద్యోగి 'ఏంటన్నా లాంగ్వేజీ సరిగా మాట్లాడు' అన్నాడు. దీంతో కౌన్సిలర్ మరింత రెచ్చి పోయాడు. 'లేదన్నా నోటీసులు ఇచ్చే వెళ్లాలి' అని ఉద్యోగి చెప్పడంతో ఆ కౌన్సిలర్ అక్కడికి చేరుకుని నోటీసులు చించేసి ఉద్యోగిపై దాడిచేశాడు. 'పట్టణంలో అనుమతులు లేకున్నా నాలుగు అంతస్తులు కడుతున్నారు కదా వాటికి ఇవ్వండి నోటీసులు.. మావార్డులోకి వచ్చి నోటీసులు ఇస్తారా' అంటూ కౌన్సిలర్ దూషణలకు దిగారు. దీంతో ఆ ఉద్యోగి కృష్ణ వన్ టౌన్ పోలీస్టేషన్లో కౌన్సిలర్‌పై ఫిర్యాదు చేశారు. మున్సిపల్ ఉద్యోగిపై కౌన్సిలర్ దాడిచేస్తూ నానా దుర్భాషలాడిన దృశ్యాలు సోషియల్ మీడియాలో వైరల్ అయ్యాయి.



మున్సిపల్ ఉద్యోగిని దూషిస్తున్న కౌన్సిలర్

కౌన్సిలర్ పై కేసు నమోదు : మున్సిపల్ ఉద్యోగిపై దాడిచేసినందుకు కౌన్సిలర్ జేసీబీ రమణపై కేసు నమోదు చేసినట్లు టూటౌన్ సిఐ రాజా తెలిపారు. మున్సిపల్ ఉద్యోగి పిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని చెప్పారు.

తప్పిపోయిన బాలుడు తల్లిదండ్రులకు అప్పగింత

కొత్తచెరువు : మండల పరిధిలోని మరుకుంటపల్లికి చెందిన రాము శాంతమ్మ దంపతుల కుమారుడు ఐదేళ్ల తేజ తప్పిపోగా పోలీసులు గుర్తించి చిన్నారి తల్లిదండ్రులకు అప్పగించారు. తేజ గోరంట్లలో ఒక పాఠశాలలో అక్కడే హాస్టల్లో ఉండి చదువుకుంటున్నాడు. ఆదివారం ఉదయం గోరంట్ల నుండి బస్సులో కొత్త చెరువుకు వచ్చాడు. స్థానిక అన్నపూర్ణ హోటల్ వెనుక భాగంలో తిరుగుతుండగా పోలీసులు గమనించి స్టేషన్‌కు తీసుకెళ్లారు. మరుకుంటపల్లి గ్రామానికి చెందిన బాలుడుగా గుర్తించి వారి తల్లిదండ్రులను పోలీస్ స్టేషన్‌కు పిలిపించి అప్పగించారు.

బాధితులకు ఆర్థికసాయం

ధర్మవరం టౌన్ : ధర్మవరంలోని పలువురు బాధితులకు మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ ఆర్థికసాయం అందజేశారు. ఆదివారం పట్టణంలోని యాదవ వీధికి చెందిన వ్యక్తి అనారోగ్యంతో మృతిచెందడంతో గోనుగుంట్ల ఆదివారం మృతునికుటుంబసభ్యులను పరామర్శించి రూ.10వేలు ఆర్థిక సాయం అందజేశారు. రాజేంద్రనగర్‌కు చెందిన పామాల నాగేంద్ర తండ్రి కాలికి శస్త్రచికిత్స జరగడంతో వారిని పరామర్శించి వైద్యఖర్చుల కోసం రూ.10వేలు ఆర్థికసాయం అందజేశారు. శివనగర్లో అప్పులబాదతో ఆత్మహత్య చేసుకున్న దానదిలోకేక్ కుటుంబసభ్యులకు రూ 10వేలు అందజేశారు. సంజయ్ నగర్ లో పార్టీ కార్యకర్త జల్లాకార్తీక్ తండ్రి అనారోగ్యంతో మృతిచెందిన నేపథ్యంలో మృతునికుటుంబసభ్యులను పరామర్శించి రూ.10 వేలను అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుదర్శన్ రెడ్డి,డిష్ రాజు, చిగిచెర్ల అరవిందరెడ్డి, పామిశెట్టి శివశంకర్, రాప్తాటిరాము. దుస్సాక్రిష్ణ, చిలకం సూర్యనారాయణ రెడ్డి గంధమనేనినారాయణస్వామి, బొడగలగిరిధర్, మైనార్టీనాయకులు నబీరసూల్, మల్లేనిపల్లిరాజ, దంపెట్ల అంజి, బొల్లినేని సూరి, జగదీశ్, వీరన్న, ఏలుకుంట్ల అప్పస్వామి, ముదిగుబ్బ నాయకులు దేవేం ద్రరెడ్డి, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.



బాధితుడికి ఆర్థికసాయం అందజేస్తున్న గోనుగుంట్ల

ప్రజా సంక్షేమమే వైసిపి ధ్యేయం



వైఎస్ఆర్ విగ్రహం వద్ద ఎమ్మెల్యే, తదితరులు

కదిరి టౌన్ : ప్రజాసంక్షేమమే ధ్యేయంగా వైసిపి పనిచేస్తోందని ఎమ్మెల్యే సిద్ధారెడ్డి అన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రజా సంకల్ప పాదయాత్ర ప్రారంభించి నేటికి ఐదేళ్ల ఆయన సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే కదిరి మున్సిపల్ కార్యాలయం ఆవరణలో ఉన్న రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కదిరి ఏరియా ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్లు, పండ్లు అందజేశారు. అనంతరం నిర్మాణంలో ఉన్న ఆసుపత్రి అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో పేదల జీవితాలు మెరుగుపడేలా విప్లవాత్మక సంస్కరణలకు శ్రీకారం చుట్టడానికి తోడ్పడిన పాదయాత్ర ప్రారంభించి 5 సంవత్సరాలు పూరైందన్నారు. అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాల కాలంలోనే 98.55శాతం హామీలను నెరవేర్చామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్, వైస్ చైర్మన్లు, ఎంపీపీలు, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, వైస్ ఎంపీపీలు, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, వివిధ శాఖల చైర్మన్‌లు, డైరెక్టర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

నల్లచెరువు : మండల కేంద్రంలోని రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి వైసిపి స్థానిక నాయకులు నివాళులు అర్పించారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి తన ప్రజా సంకల్ప యాత్రను ప్రారంభించి ఐదు సంవత్సరాలు పూరైన సందర్భంగా వారు వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దశరథ నాయుడు, సర్పంచి పంచరత్నమ్మ, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పరిగి : పరిగి మండల కేంద్రంలోని వైఎస్ఆర్ కూడలిలో వైఎస్ఆర్ విగ్రహానికి స్థానిక ఎమ్మెల్యే శంకరనారాయణ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి నిర్వహించిన పాదయాత్రలో ప్రజల ఇబ్బందులు తెలుసుకుని అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజాసంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీరాములు, ప్రభాకర్, వెంకటరమణ, నరసింహారెడ్డి, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

గోరంట్ల : పట్టణంలో గుమ్మయగారిపల్లి సర్కిల్లో ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి మండల వైసీపీ నాయకులు ఆదివారం పాలాభిషేకం చేశారు. జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర చేపట్టి ఐదు సంవత్సరాలు పూరైన సందర్భంగా రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో నాయకులు లక్ష్మీ నరసప్ప, రామకృష్ణారెడ్డి. జయరాం నాయక్, నాగే నాయక్ నరసింహమూర్తి, రాజారెడ్డి, ప్రభాకర్ రావు, రామాంజనేయులు, శివ శంకర్ రెడ్డి, శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

సోమందేపల్లి : ప్రజా సంకల్ప యాత్ర మొదలుపెట్టి ఐదు సంవత్సరాలు పూరైన సందర్భంగా మండల కేంద్రంలో వైసిపి నాయకులు విజయోత్సవాలు జరుపుకున్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గంగమ్మ వెంకటరత్నం, కన్వీనర్ నారాయణరెడ్డి, జెడ్పీటీసీ డిసి అశోక్, వైస్ ఎంపిపి విఎన్ రెడ్డి, సర్పంచి గంగాదేవి నరసింహమూర్తి, ఉప సర్పంచి వేణు, వైసీపీ నాయకులు ఇమాంవలి, నీరుగంటి నరసింహమూర్తి, రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు

పుట్టపర్తి అర్బన్ : వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన ప్రజాసంకల్పయాత్ర చరిత్రలో మిగిలిపోతుందని వైసిపి నాయకులు పేర్కొన్నారు. సంకల్పయాత్ర జరిగి నేటికీ ఐదేళ్లు అయిన సందర్భంగా ఆదివారం స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ రంగారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి డి ఎస్ కేశవరెడ్డి, మున్సిపల్ చైర్మన్ తుంగ ఓబుళపతి, వైస్ చైర్మన్లు తిప్పన్న, శ్రీ లక్ష్మీ నారాయణ రెడ్డి, నెడ్ క్యాప్ డైరెక్టర్ మాధవరెడ్డి, కౌన్సిలర్లు సూర్య గౌడ్, చెరువు భాస్కర్ రెడ్డి, అగరబత్తుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ధర్మవరం టౌన్ : ప్రజా సంకల్పయాత్రతోనే రాష్ట్రానికి మహర్దశ వచ్చిందని మున్సిపల్ వైస్ చైర్మన్లు భాగ్యలక్ష్మి, పెనుజూరు నాగరాజు, వైసిపి జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేసిన ప్రజా సంకల్పయాత్రకు ఐదు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా నాయకులు, కార్యకర్తలు స్థానిక వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్లు చందమూరి నారాయణరెడ్డి, మాసపల్లి సాయికుమార్, కౌన్సిలర్లు కత్తే ఆదిలక్ష్మి, కడప రంగస్వామి, నీలూరి వెంకటరాముడు, పురుషోత్తం రెడ్డి, జెసిబి రమణ, అత్తర్ జిలాన్ బాషా, కేతాలోకేష్, శంకర తేజేశ్వర్, గజ్జల శివ, చింత ఎల్లయ్య, నాయకులు కాచర్ల అంజి,రాయపాటి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

హిందూపురం : ప్రజా సంకల్ప యాత్ర ద్వారా ప్రజల్లో ఒక్కడిగా ప్రజల కష్టాలను తెలుసుకుని.. పరిష్కరిస్తున్న ప్రజల మనిషి సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అని మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ, వైస్ చైర్మన్లు బలరామిరెడ్డి, జబీవుల్లా, జెడ్పీటీసీ నాగభూషణం పేర్కొన్నారు. ప్రజా సంకల్ప పాదయాత్రకు ఐదేళ్లు పూర్తి అయిన సందర్భంగా వైసిపి నాయకులు పట్టణంలో సంబరాలు జరుపుకున్నారు. పరిగి బస్టాండ్‌లోనివైఎస్ రాజశేఖర్రెడ్డి విగ్రహానికి గజమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైసిపి కౌన్సిలర్లు నాగేంద్రబాబు, మల్లికార్జున, ఆయూబ్, రోషన్ అలీ, ముస్తాక్, కోఆప్షన్ మెంబర్ రహమత్, నాయకులు పురుషోత్తంరెడ్డి, కిరోసిన్ బాబు, కింగ్స్ షఫీ, లతీసే సేట్, తిమ్మారెడ్డి, మల్లిక తదితరులు పాల్గొన్నారు.